క్లుప్తంగా

31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి

ములుగు: జీఓ నంబర్ 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు అర్హులైన వారు ఈ నెల 31వ తేదీ లోపు మీ సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ మధురకవి సత్యనారాయణరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం గడువును మరో నెల రోజుల పాటు పొడిగించిన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్



వెంకటాపురం(కె): మండల పరిధిలోని గోదావరి ఇసుక పాయ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. తహసీల్దార్ అంటి నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి ఇసుక పాయ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తహసీల్దార్ తెలిపారు.

గుడి నిర్మాణానికి విరాళం



టేకుమట్ల: మండలంలోని కుందనపల్లిలో పోచమ్మ గుడి నిర్మాణం, భూలక్ష్మీ-మాలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్ఠాపనకు ఎంపీటీసీ పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి రూ. 20,016 విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం కోమలచంద్రయ్య, ఉప సర్పంచ్ దేశెట్టి గోపాల్, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కాటారం: కాటారం మండలంలోని గూడూరులో విద్యుత్‌షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గోమాస రమేశ్‌కు చెందిన గేదె సమీపంలోని పంట పొలాల్లోకి మేతకు వెళ్లింది. ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి



భూపాలపల్లి అర్బన్: ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యా, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకులను బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొమురయ్య భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాంత్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఉపాధి అవకాశాలకు యువకులు పోరాటాలు చేయాలని, మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, జోసఫ్, తిరుపతి వెంకటేష్, ప్రేమ్‌కుమార్, రమేష్‌లు పాల్గొన్నారు.

పొదుపు సూచనలు పాటించాలి

మొగుళ్లపల్లి/చిట్యాల/టేకుమట్ల/ కాళేశ్వరం/మల్హర్: చిట్యాల మండలంలోని చల్లగరిగా, గోపాలపూర్ సబ్ స్టేషన్‌లలో రైతులకు, గ్రామస్తులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ శ్రీనివాస్ రైతులకు తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్, లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, లైన్‌మెన్ రవీందర్ రైతులు పాల్గొన్నారు.అలాగే మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఏఈ ప్రమోద్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మోటె ధర్మారావు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో తిప్పారపు యుగేందర్, ఫోర్‌మెన్ యాదగిరి, లైన్‌మెన్ రఘు, విద్యుత్‌కార్మికులు వేముల కిరణ్, గడ్డం యుగంధర్, మహేందర్ రెడ్డి, బద్దం మోహన్ రెడ్డి, గుండారపు తిరుపతి, దేవునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల డిమాండ్లు పరిష్కరించాలి

ములుగు: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని మహాజన సోషలిస్టు పార్టీ (ఎమ్మెస్పీ) నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న నిరవధిక దీక్షకు ఐదో రోజు మద్దతుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు అర్హులను రెగ్యులర్ చేయడంతో పాటు పే స్కేలు వర్తింపజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కింది స్థాయి ఉద్యోగులను ఆదుకోవాలని, గ్రామాల స్వచ్ఛత లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య, మల్టీపర్పస్ ఉద్యోగులకు తగిన న్యాయం చేసేలా ప్రత్యేక జీఓను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు అశోక్, జీపీఎంఈఎస్ వ్యవస్థాపక కోఆర్డి నేటర్ నెమలి నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



ములుగు: సమావేశంలో మాట్లాడుతున్న జన్ను రవి

సమ్మెకు సంఘీభావం

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. బుధవారం పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని మండల బీజేపీ నాయకులు అట్లూరి రఘురామ్ సంకా హేమ సుందర్, జల్లిగంపల కళాధర్‌లు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, సురేష్, సంజీవరావు, జనార్దన్, మౌనిక తదితరులు ఉన్నారు.



సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

వంటావార్పు

వాజేడు: నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం మండల కేంద్రంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో వంటలు చేశారు. అనంతరం అందరు కలిసి భోజనాలు చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.



వాజేడు: భోజనాలు చేస్తూ..

కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత



నియామక పత్రాలతో మహిళలు

ములుగు: కాంగ్రెస్ పార్టీతోనే మహిళా సాధికారిత సాధ్యం అవుతుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆంగోత్ సుగుణ అన్నారు. ఈ మేరకు మహిళా నాయకులతో బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీలో మహిళా కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క ఆదేశాల మేరకు ఆయా మండలాల అధ్యక్షులను ఆమె ప్రకటించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ సమక్షంలో కన్నాయిగూడెం అధ్యక్షురాలిగా సునార్కాని చిలకమ్మ, ఏటూర్ నాగారం మండల అధ్యక్షురాలిగా కర్ల అరుణ, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శిగా గుండబోయిన నాగలక్ష్మీ, సహాయ కార్యదర్శిగా గావిరగాని లలితలకు నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగె పార్వతి, మద్దల నాగమణి, ఆయా గ్రామ కమిటీల అధ్యక్షురాలు జయమ్మ, పుల్సం లక్ష్మీ, వసంత, వజ్రమ్మ, ఉషా, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కాటారం: మండలంలోని సుందరాజ్‌పేటకు చెందిన రామకృష్ణ పేరిట మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం మండల కేంద్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ లబ్ధిదారుడికి అందజేశారు. ఇటీవల రామకృష్ణ అనారోగ్యానికి గురికాగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఖర్చుల పాలయ్యాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.52 వేలు మంజూరయ్యాయి. రూ.52వేలు విలువ చేసే చెక్కును జెడ్పీ చైర్‌పర్సన్ లబ్ధిదారుడికి ఇచ్చారు. సీఎంఆర్‌ఎఫ్ మంజూరుకు కృషి చేసిన జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ డివిజన్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, అయిలి రాజబాబు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మహాముత్తారం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధి దారులకు బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సుభద్ర, జెడ్పీటీసీ లింగమల్ల శారద చేతులమీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లోని 41 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, సింగిల్‌విండో చైర్మన్ సోమశాంతకుమార్, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గణపురం: రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి తెలిపారు. మండలంలోని పరుశురాంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్‌రెడ్డి, సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కర్‌రావు, నాయకులు అశోక్‌రెడ్డి, శివశంకర్, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్‌లు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా బోనాల పండుగ

మొగుళ్లపల్లి: మండలంలోని పెద్దకోమటిపల్లి గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ బోనాలు జాతర, అంకుషాపూర్ గ్రామంలో పోచమ్మతల్లి గుడి నిర్మాణ పనులకు నిర్వహిస్తున్న భూమి పూజ, ఇస్సిపేట గ్రామంలో గొల్ల, కురుమల కుల దైవం బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, మంచి వర్షాలు పడి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని గోరికొత్తపల్లి శివారులో బుధవారం రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాల్లో నిషేధిత పదార్థాలను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.



పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

వాజేడు: మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సయ్యద్ సర్వర్ బుధవారం పరిశీలించారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తహసీల్దార్ తెలిపారు. మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆయన వెంట బీఎల్ఓ, సూపర్‌వైజర్లు ఆర్‌ఐ కాట రాజు, కిరణ్ కుమార్ ఉన్నారు.

నేడు అవగాహన సదస్సు

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో వయో వృద్ధుల సంక్షేమం, వాటి చట్టాలపై నేడు(గురువారం) అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు నిర్వహించే సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తహసీల్దార్, ఎస్సై, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, కార్యదర్శులు హాజరు కావాలని తెలిపారు.

వైస్ ఎంపీపీకి మాతృవియోగం

టేకుమట్ల: టేకుమట్ల మండల వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య మాతృమూర్తి పోతనవేని కొమురమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు వైస్ ఎంపీపీని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఐదుగురిపై కేసు

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ రామ్‌నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేసి ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మంగపేట: ప్రభుత్వం డీఆర్‌డీఏ (సెర్ప్) ద్వారా మహిళా పొదుపు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం గోవింద్ చౌహాన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట, రమణక్కపేట గ్రామాల్లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్‌తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకు రూ.2,060, కామన్ గ్రేడ్ సి రకానికి రూ.2,040 మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అప్పారావు, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ బాలకృష్ణ, సీసీ జనార్దన్, సత్యనారాయణ, శ్రీను, సెంటర్ ఇన్‌చార్జ్ మహిళలు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం

విద్యుత్ వినియోగంపై అవగాహన



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈ నాగేశ్వర్‌రావు

ఏటూరునాగారం: విద్యుత్ సరఫరా, వినియోగించడంలో ప్రతి ఒక్కరికి అప్రమత్తం అవసరమని ట్రాన్స్‌కో డీఈ నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా జరుగుతున్న సమయంలో ఎలాంటి వైర్లను ముట్టుకోరాదన్నారు. బట్టలను కరెంటు వైర్ల మీద ఆరేయకూడదన్నారు. ఏదైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటే తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ శైలేందర్‌కుమార్, ఏఈ అశోక్, కమలాపురం ఏఈ ప్రశాంత్, ఏఈ స్వామి, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ కొండ సమ్మయ్య, ఏఎల్ఎంలు, జేఎల్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలు ప్రారంభం



బిందెలతో నీటిని తీసుకొస్తున్న మహిళలు

ములుగు రూరల్(గోవిందరావుపేట): మండలంలోని పస్రా పంచాయతీ రాంపూర్ గ్రామంలో బొడ్రాయి వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పెట్రోల్ బంక్ కోటగడ్డ క్రాస్ రోడ్డు నుంచి మొదలుపెట్టి అరుణోదయ కాలనీ వరకు దేవతామూర్తుల విగ్రహాలను పూల రథంలో తయారు చేసిన వాహనంలో ఉంచి దారి పొడవునా పూలను చల్లుతూ కోలాట నృత్యాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ప్రతిష్ఠాపన స్థలానికి తరలించారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి నీటిని తీసుకువచ్చి శ్రీదేవి భూదేవి నాభిశిల బొడ్రాయికి అభిషేకం చేయడం గ్రామంలో నూతన వరవడిని సృష్టించింది. నేటి నుంచి ప్రచారంలో పేర్కొన్న విధంగా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు ఈదునూరి వెంకట పాపిరెడ్డి తెలిపారు. రాంపూర్, ప్రసా నాగారం గ్రామస్తులందరూ పాల్గొని ఐకమత్యంగా ఉత్సవాలను పూర్తి చేద్దామన్నారు.

'తెలంగాణ భరోసా' సభకు తరలిరావాలి

కాటారం: బీఎస్పీ ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ భరోసా సభకు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుగుల రాజన్న, మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బుధవారం బీఎస్పీ శ్రేణులతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి మౌలానా, కోడిపల్లి సంధాన్, బొడ్డు సాగర్, మెట్టు పురుషోత్తం, ప్రభానందం పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సమ్మయ్య

మల్హర్: నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి సమ్మయ్య బుధవారం నియామకమయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు భిక్షపతి చేతుల మీదుగా సమ్మయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణకు, జిల్లా, మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే

చిట్యాల: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించే బాధ్యత వారి పిల్లలదేనని సీడీపీఓ అవంతి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద సమక్షంలో వయోవృద్ధుల ఆహార, ఆరోగ్య, వ్యక్తిగత విషయాలపై సీడీపీఓ అవంతి బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులు వారి జీవనోపాధి కోసం ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత అవసరాలు, తల్లిదండ్రులను పోషించని పక్షంలో వారికున్న ఆస్తులను పిల్లల నుంచి తల్లిదండ్రులు స్వీకరించే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, ఏపీఓ, రెండో ఎస్సై తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: మాట్లాడుతున్న ఎంపీపీ వినోద

తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి

మహాముత్తారం: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని మహాముత్తారం ఎంపీపీ రత్నం సుభద్ర అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై మండలస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుభద్ర మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగమల్ల శారద, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, పీఏసీఎస్ చైర్మన్ సోమశాంతకుమార్, సఖీకేస్ వర్కర్ మాదవి, సఖీసెంటర్ సీఏ గాయిత్రి, తహసీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, ఏపీఎం రామకృష్ణ, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

కాటారం: గ్రామంలోని కూలీలు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. మండలంలోని ఇబ్రహీంపల్లిలో గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీల సంఖ్య పెంచడంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. యాక్టివ్‌లో ఉన్న ఉపాధిహామీ జాబ్ కార్డుదారులు 100 శాతం ఉపాధి పనులకు హాజరు కావాలని సూచించారు. రోజువారి కూలీ వేతనం రూ.272 ఉన్నందున కూలీలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బెట సరోజన, ఏపీఓ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ